


RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA




Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:66 | volume: 1 , Issue:66 | గురువారం 02 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

## మహిళలపై నేరాల్లో తెలంగాణ టాప్



భారత్‌లో మహిళలపై నేరాలు తగ్గడం లేదు. 2023 సంవత్సరంలో దేశవ్యాప్తంగా దాదాపు 4.5 లక్షల కేసులు నమోదైనట్లు జాతీయ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) తన తాజా నివేదికలో వెల్లడించింది. గత రెండేళ్లతో పోల్చితే ఈ సంఖ్య స్వల్పంగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్ల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఎన్‌సీఆర్‌బీ ఈ నివేదికను రూపొందించింది. నివేదిక ప్రకారం.. 2023లో మొత్తం 4,48,211 కేసులు నమోదు కాగా, 2022లో ఈ సంఖ్య 4,45,256గా, 2021లో 4,28,278గా ఉంది. దేశవ్యాప్తంగా ప్రతి లక్ష మంది మహిళలకు 66.2 నేరాలు జరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ కేసుల్లో ఛార్జిషీట్ల దాఖలు రేటు 77.6 శాతంగా నమోదైంది. మహిళలపై నేరాల రేటులో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం గమనార్హం. తెలంగాణలో ప్రతి లక్ష మంది మహిళలకు 124.9 నేరాలు నమోదయ్యాయి. ఈ జాబితాలో రాజస్థాన్ (114.8), ఒడిశా (112.4), హర్యానా (110.3), కేరళ (86.1) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అయితే, అత్యధిక సంఖ్యలో కేసులు నమోదైన రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ (66,381) మొదటి స్థానంలో ఉంది. ఆ తర్వాత మహారాష్ట్ర (47,101), రాజస్థాన్ (45,450), పశ్చిమ బెంగాల్ (34,691), మధ్యప్రదేశ్ (32,342) రాష్ట్రాలు నిలిచాయి.నమోదైన కేసుల్లో అత్యధికంగా భర్త లేదా వారి బంధువుల క్రూరత్వానికి (ఐపీసీ సెక్షన్ 498ఏ) సంబంధించినవే ఉన్నాయి. ఇలాంటి కేసులు 1,33,676 నమోదు కాగా, కిడ్నాప్, అపహరణ కేసులు 88,605 ఉన్నాయి. మహిళల గౌరవానికి భంగం కలిగించే ఉద్దేశంతో జరిగిన దాడులు 83,891 నమోదు కాగా, అత్యాచారం కేసులు 29,670గా ఉన్నాయి. వీటితో పాటు వరకట్న హత్యలు, ఆత్మహత్యకు ప్రేరేపించడం వంటి కేసులు కూడా గణనీయ సంఖ్యలో నమోదైనట్లు ఎన్‌సీఆర్‌బీ నివేదిక స్పష్టం చేసింది.

## నకిలీ వార్తల ప్రచారం

### వ్యక్తిత్వ హననం చేస్తే కఠిన చర్యలు

– డీజీపీ శివధర్ రెడ్డి...



హైదరాబాద్: తెలంగాణ 6వ డీజీపీగా బీ. శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో ఉన్న తన చాంబర్‌లో ప్రత్యేక పూజల అనంతరం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని చెప్పారు. బేసిక్ పోలీసింగ్ సహాయంతో సమర్థంగా విధులు నిర్వహిస్తామని చెప్పారు. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించుకుంటామన్నారు. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని నక్సల్స్ నేత ఇటీవల లేఖ రాశారని, జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులను కోరుతున్నామని చెప్పారు.పీఎస్‌ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తామన్నారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసేవారు అప్రమత్తంగా ఉండాలని, నకిలీ వార్తల ప్రచారం, వ్యక్తిత్వ హననం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పండగ రోజే మద్యం దుకాణాలు బంద్




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, పల్లెల్లో దసరా పండుగ శోభ సంతరించుకుంది. పండగ నిర్వహించుకునేందుకు నగరాలు, పట్టణాల నుంచి ప్రజలు సొంత ఊర్లకు చేరుకుంటున్నారు. అయితే ఈ ఏడాది దసరా పండుగలో ఓ ఆసక్తికర విషయం చోటుచేసుకుంది. గాంధీ జయంతి రోజే (అక్టోబర్ 2న) దసరా పండగ వచ్చింది. అయితే, ఇందులో స్పెషల్ ఏముంది అనుకుంటున్నారు. గాంధీ జయంతి రోజున మద్యం, మాంసం దుకాణాలను రాష్ట్ర ప్రభుత్వం మూసివేస్తుంది. దీంతో పండగ వేళ మద్యం ప్రియులకు షాక్ తగిలినట్లు అయ్యింది. అయితే, రేపటి కోసం కొంతమంది ఇప్పటి నుంచే షాపుల ముందు బారులు తీరుతున్నారు.




































# హౌసింగ్ బోర్డు కాలనీలో బతుకమ్మ సంబరాలు




**జహీరాబాద్, అక్టోబర్ 1 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం హౌసింగ్ బోర్డు కాలనీలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. యువసేన మట్టి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. రంగు రంగుల పూలతో చూడ ముచ్చటగా బతుకమ్మ ప్రతిమను పేర్చి, మ్యూజిక్ సిస్టమ్ బాక్సుల ద్వారా మధురమైన బతుకమ్మ పాటలను ఆలకిస్తూ, స్వతహాగా పాటలను పాడుతూ బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రజలతో పాటు, పక్క వీధి ప్రజలు, యువతీ, యువకులు వచ్చారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయం కు పట్టం కట్టే విధంగా బతుకమ్మ పండుగను చాలా ఘనంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.

# ఘనంగా సదుల బతుకమ్మ సంబరాలు...



**చిన్న శంకరంపేట అక్టోబర్ 1 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరం పేట మండలంలోని గవ్వలపల్లి, గజగట్లపల్లి, టీ మాందాపూర్, ఖాజాపూర్, తదితర గ్రామాల్లో బుధవారం సద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి గ్రామంలోని ప్రధాన వీధుల వద్ద ఉంచి మహిళలు చిన్న పెద్ద తారతమ్ ఏం లేకుండా నువ్వు తన వస్త్రాలు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు అనంతరం బతుకమ్మలకు చెరువు కట్టపై గౌరీ పూజ నిర్వహించి బతుకమ్మలను స్థానిక చెరువులలో నిమజ్జనం చేశారు, అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలను పంచుకున్నారు.


# శ్రీరాజరాజేశ్వరి ఆలయంలో "బాల"దేవి రూపంలో మహిషాసుర మర్ధిని



- **పరాక్రమ స్ఫూర్తి చిన్నారి శక్తి వేషధారణ....**
- **భక్తి, వీరత్వం వెలిసిన చిన్నారి రూపం....**
- **మహిషాసుర మర్ధినిగా మెరిసిన చిన్నారి...**

**భద్రాచలం టౌన్, అక్టోబర్ 01, మన వార్త ప్రతినిధి.** దశరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఈ రోజు భద్రాచలం రాజరాజేశ్వరి ఆలయంలో మహిషాసుర మర్ధిని అలంకారంలో అమ్మవారు భక్తులకు అనుగ్రహం ఇచ్చారు. ఈ సందర్భంగా రాజరాజేశ్వరి దేవి ఆలయంలో బాల పూజ శాస్త్రోక్తంగా అర్చకులు నిర్వహించినారు. బాల పూజ అనేది హిందూ ధర్మంలో ముఖ్యమైన సంప్రదాయం, ఇది ప్రత్యేకంగా దేవతకు బాలికలు లేదా చిన్నపిల్లలను పూజించడం ద్వారా జరుపుకుంటారు. పండుగలు, వేడుకలు, ముఖ్యంగా నవరాత్రి సమయంలో బాల పూజ సాధారణంగా నిర్వహించబడుతుంది. బాల పూజ ముఖ్య ఉద్దేశ్యం చిన్న పిల్లలందరిని అమ్మవారు స్వరూపంగా భావించి పూజించడం పిల్లలకు పరమ పవిత్రత, అమాయకత్వాలను గుర్తించి గౌరవించడం బాల పూజ విధానం సాధారణంగా 5, 7 లేదా 9 బాలికలను ఎన్నిక చేసి పూజకు ఆహ్వానిస్తారు. పాదప్రక్షాళన చేస్తున్న తర్వాత వారికి చందనము, కుంకుమ పెట్టి, పుష్పాలు అలంకరించుకుంటారు. భక్తితో వారికి నైవేద్యం, తీపి మరియు ప్రసాదాలు ఇస్తారు. సామాజిక సమానత్వాన్ని, బాలికల గౌరవాన్ని పెరిగించే సంప్రదాయం పవిత్రత, దైవత్వ లక్షణాలను చాటి చెప్పుతుంది. అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమం ఆర్చక స్వాములు సాంప్రదాయానుశారంగా ఘనంగా నిర్వహించారు. ఇట్టి కుంకుమార్చనలో భక్తులు గ్రామస్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రశాదాలు స్వీకరించారు. ఇట్టి కార్యక్రమం ప్రసాద్ అర్చక స్వాములు మరియు కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో అర్ధ చంద్రకార హరివిల్లు




**జగిత్యాల అక్టోబర్ 1 మన వార్త ప్రతినిధి** జగిత్యాలలో బుధవారం సాయంత్రం హరివిల్లు ఒక్కసారిగా చాలా నిండుగా కనిపించడంతో జగిత్యాల ప్రజలు ఎంతో ఉత్సాహంతో అద్భుతమైన దృశ్యాన్ని చూసి కెమెరాల్లో బంధించారు. అర్ధ చంద్రాకారంలో ఉన్న హరివిల్లు కనిపించడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

# పి.హెచ్.డి సీటు సాధించిన పేదింటి ఆణిముత్యం



**వేములవాడ అక్టోబర్ 1 (మన వార్త ప్రతినిధి)** ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన పి.హెచ్.డి 2025 ప్రవేశ పరీక్షలో హన్మజీపేట గ్రామానికి చెందిన మల్యాల రంజిత. తండ్రి మల్యాల రాజయ్య కూతురు సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 51 ర్యాంక్ సాధించి, ఇంటర్వ్యూలో మెరిట్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో పి.హెచ్.డి సీటును సాధించినది. భవిష్యత్తులో ఇంకా మరెన్నో విజయాలు సాధించాలి అని తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

# ఇంచార్జి డీపీఆర్ఓగా లక్ష్మణ్ కుమార్....




**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 01 ( మన వార్త ప్రతినిధి)** జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారిగా (కరీంనగర్ ఏడీ) లక్ష్మణ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ హరితను మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు. ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారిగా (కరీంనగర్ ఏడీ) లక్ష్మణ్ కుమార్ విధుల్లో చేరారు.

## సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మా అనాథ వృద్ధులకు దసరా పండుగ బట్టల పంపిణీ



**గంభీరావుపేట. అక్టోబర్ 1 మన వార్త ప్రతినిధి.** క్రీస్తు శేషులు కేవి నారాయణరెడ్డి అహల్య దంపతుల జ్ఞాపకార్థం గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమం లోని వృద్ధులకు చీరలు డ్రెస్సులు బియ్యం కిరాణా సామాగ్రి ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లా బాల్రెడ్డి మిత్రబృందం పంపిణీ చేశారు. కేకే మహేందర్ రెడ్డి జనార్దన్ రెడ్డి అడ్వకేట్లు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వృద్ధులకు వారి వంతు సహాయంగా పండగ వాతావరణం వృద్ధుల కన్నులలో మనసులో ఆనందం నింపడానికి వృద్ధాశ్రమానికి చేయూతనివ్వడం అభినందనీయమని వెళ్ళ బాల్రెడ్డి వృద్ధాశ్రమ నిర్వాహకులు నంది అవార్డు గ్రహీత మల్లు గారి నరసయ్య గౌడ్ అన్నారు.

# శ్రీ లక్ష్మీ అమ్మవారు నిజ రూప అలంకారం శ్రీ మహాలక్ష్మీ అలంకారంలో భక్తులకు అనుగ్రహం



**దుమ్ముగూడెం, అక్టోబర్ 01, మన వార్త ప్రతినిధి.** భద్రాచల దివ్య క్షేత్ర అనుబంధ ఆలయం అయిన పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో తొమ్మిదవ రోజు అయిన ఈరోజు శ్రీ లక్ష్మీ అమ్మవారు నిజ రూప అలంకారం అనగా శ్రీ మహాలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం నాలుగు గంటలకు లక్ష్మీ అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని అర్చక స్వాములు సాంప్రదాయానుసారంగా ఘనంగా నిర్వహించారు ఇట్టి కుంకుమార్చన లో భక్తులు గ్రామస్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ ఇంఛార్జి అనిల్ కుమార్ వారి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు శ్రీకోటి విష్ణువర్ధనాచార్యులు, భార్గవాచార్యులు, నరసింహాచార్యులు , వెంకటాచార్యులు పాల్గొన్నారు. రేపటి రోజున సాయంతం జమ్మిచెట్టు వద్ద శనీపూజ, రామలీలా మహోత్సవం లకై ఏర్పాట్లు గావించుట జరిగినది..

# టీ.జే.ఎం.యూ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా వలబోజు సుదర్శన్ చారి



**దుమ్ముగూడెం, అక్టోబర్ 01, మన వార్త ప్రతినిధి.** తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆదేశాలతో తెలంగాణ స్టేట్ టీజేఎంయూ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా వలబోజు సుదర్శన్ చారి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఓకే స్టేట్ యూనియన్ లో సభ్యుడుగా, జిల్లా స్థాయి వరకు, జిల్లా స్థాయి నుంచి యూనియన్ నియమ నిబంధనలతో పని చేసి ఇప్పుడు తెలంగాణ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా వలబోజు సుదర్శన్ చారి ఎంపికైనందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ యూనియన్ విధానాలు తెలుసుకొని ప్రతీ ఒక్క జర్నలిస్టు సభ్యులకు సహాయ,సహకారాలు అందిస్తూ అందరూ ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం నూతన ఆర్గనైజింగ్ సెక్రటరీ వలబోజు సుదర్శన్ చారి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులకు తన తోటి యూనియన్ లో పనిచేసిన ప్రతీ ఒక్క సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఇక మునుముందు యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కృషిలో రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ ఆదేశాల ప్రకారం తను నడుస్తానని తెలియజేశారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరిత.....**

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 01,మన వార్త** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం.హరిత కోరారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు.





కలెక్టర్, ఎన్నికల అధికారి మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని నిక్కచ్చిగా, పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ర్యాలీలు, సభలు, ప్రచారాలు నిబంధనల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి నిర్వహించుకోవాలని కోరారు. మన జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, రెండు, మూడో విడతలో గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో హెల్ప్ లైన్, ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, డీపీఓ షర్ఫుద్దీన్, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు,
తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తా..

**-ఇన్చార్జి ప్రణవ్...**

**జమ్మికుంట,అక్టోబర్ 01(మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీ సోదరులకు అన్ని విధాల అండగా ఉంటుందని హుజూరాబాద్ నియోజకవర్గంలో మసీదుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ మైనారిటీ నాయకులతో అన్నారు. బుధవారం రోజున ప్రణవ్ నివాసంలో ఆయన్ను శాలువతో ఘనంగా సన్మానించి, మిఠాయిలు పంచుకున్నారు. నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న మసీదుల అభివృద్ధి కొరకు 29లక్షల రూపాయలను మంజూరు చేపించిన ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.




# విద్యుత్ షాక్‌తో ఉద్యోగి మృతి..



**జమ్మికుంట,హుజురాబాద్,అక్టోబర్01( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ పట్టణ శివారులోని 132 కేవీ సబ్‌స్టేషన్‌లో దుర్ఘటన చోటు చేసుకుంది. ఆర్టీజియన్ గ్రేడ్-2 అసిస్టెంట్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న బోడ శంకర్ రెడ్డి (40) ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందారు. మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన శంకర్ రెడ్డి బుధవారం సబ్‌స్టేషన్ బోర్నపల్లి లో విద్యుత్ స్తంభంపై ఎక్కి పనులు చేస్తుండగా షార్ట్ సర్క్యూట్ కారణంగా తీవ్ర షాక్‌కు గురై అక్కడికక్కడే మరణించారు. మృతుడికి భార్య స్వాతి , ఇద్దరు కుమారులు రామ్ చరణ్,బబ్లూ ఉన్నారు. ఆర్టీజియన్ ఉద్యోగి అకాల మరణంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ జరుపుతున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలను గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**-ఈ దసరా పండుగకి కూడా బతుకమ్మ చీరలు ఇవ్వరా...**
**-ముస్లిం సోదరులకు రెండు రంజాన్ పండుగలకు రంజాన్ తోఫా ఎటు పోయింది...**
**-క్రైస్తవ సోదరులకు రెండు క్రిస్టమస్ పండుగలకు క్రిస్టమస్ కిట్లు ఎటుపోయాయి...**
**-పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 30 (మన వార్తా ప్రతినిధి)** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్నది. అధికారంలోకి రావడానికి 6 గ్యారంటీలు 420 హామీల పేరుతో మాయ మాటలు చెప్పి, అధికారంలోకి వస్తే రాగానే హామీలన్నీ నెరవేరుస్తామని తీరా అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని 22 నెలలు గడిచిన ఇంతవరకు ఒక హామీ కూడా అమలు చేయట్లేదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల కోసం దసరా పండుగకు బతుకమ్మ చీరలు, ముస్లిం సోదర, సోదరీమణుల కోసం రంజాన్ పండుగకు రంజాన్ తోఫా, క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్టమస్ పండుగకు క్రిస్టమస్ కిట్లు పంపిణీ చేసి పేద ప్రజల సంతోషంలో పాలుపంచుకున్నారని, కానీ 22 నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రెండు దసరా పండుగలు, రెండు క్రిస్టమస్ పండుగలు, రెండు రంజాన్ పండుగలు వచ్చాయి కానీ ఏ పండుగకు కూడా పేద ప్రజల కోసం రేవంత్ సర్కారు ఏమి చేయడం లేదని దసరా పండుగకు బతుకమ్మ చీరలు, క్రిస్టమస్ పండుగకు క్రిస్టమస్ కిట్లు, రంజాన్ పండుగకు రంజాన్ తోఫాలు అందించడం ఆపేసి పేద ప్రజల ఉసురు పోసుకుంటున్నారని, ఈ దసరా పండుగకు పాల్వంచ మున్సిపాలిటీకి 1026 డ్వాక్రా గ్రూపులకు గాను 10131, పాల్వంచ మండలానికి 853 డ్వాక్రా గ్రూపులకు గాను 8495 బతుకమ్మ చీరలు వచ్చి పాల్వంచ మున్సిపల్ డివిజన్ కార్యాలయంలో ఉన్నాయని, ఈ బతుకమ్మ చీరలను డ్వాక్రా గ్రూపు సంఘాల్లో ఉన్నటువంటి మహిళలకు మాత్రమే పంపించారని పాల్వంచ పట్టణ, మండలంలో ఉన్నటువంటి డ్వాక్రా గ్రూపులలో సభ్యులుగా లేనటువంటి పేద మహిళలకు ఎవరికి బతుకమ్మ చీరలు ప్రభుత్వం నుండి రాలేదని, వచ్చిన ఈ బతుకమ్మ చీరలను కూడా ఈరోజు వరకు ఎవరికీ పంపిణీ చేయకుండా పాల్వంచ మున్సిపల్ డివిజన్ కార్యాలయంలోనే ఉంచారని, గత సంవత్సరం దసరా పండుగకు కూడా ఇలాగే చేశారని, రేపు దసరా పండగ వస్తున్న ఈరోజు వరకు ఈ చీరలు పంపిణీ పోవడానికి కారణం ఏంటని దసరా పండుగ అయిపోయిన తర్వాత ఈ చీరలను ఏం చేస్తారో చెప్పాలని ఈ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రశ్నిస్తున్నామని తక్షణమే పాల్వంచలో ఉన్నటువంటి బతుకమ్మ చీరలను మహిళలకు అందజేయాలని డిమాండ్ చేస్తున్నామన, అలాగే డిసెంబర్ నెలలో రాబోయే క్రిస్టమస్ పండుగకు క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్టమస్ కిట్లు అందజేయాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంపెల్లి కనకేష్ పటేల్ డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## ప్రెస్ క్లబ్ చేయూతగా బత్తిని సాగర్ కుటుంబానికి 25 కేజీల బియ్యం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 30 (మన వార్త ప్రతినిధి)**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం :** సుందరయ్యనగర్ కాలనీలో నివసించిన



జర్నలిస్టు బత్తిని సాగర్ గత సెప్టెంబర్ 24న ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సుజాతనగర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయన కుటుంబానికి చేయూతగా అక్టోబర్ 1న 25 కేజీల బియ్యం అందజేశారు. అనంతరం జర్నలిస్టులు సాగర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చల్లగొండ్ల నరేష్ కుమార్ మాట్లాడుతూ "సాగర్ అకాల మరణం మాకు తీరని లోటు. ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉబ్బనపల్లి ప్రసాద్, జక్కుల ఫాల్గుణ, బత్తుల రవికాంత్, లక్ష్మణ్ కత్తి, బాలకృష్ణ, ఎస్.కె. అజ్మత్ పాషా, వెంకటేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.ప్రెస్ క్లబ్ ఈ ముందడుగు స్థానిక ప్రజల్లో చక్కటి స్పందన తెచ్చి, జర్నలిస్టులు మానవతా సేవలోనూ ముందుంటారని ప్రజలు ప్రశంసలు కురిపించారు.

## రాయిపల్లి డి లో బతుకమ్మ ఉత్సవాలు



**జహీరాబాద్, అక్టోబర్ 1 (మన వార్త):** జహీరాబాద్ మండలం రాయి పల్లి డి గ్రామంలో బతుకమ్మ ఉత్సవాలు జరిపారు. గ్రామంలో మహిళలు, పురుషులు, చిన్నలు, పెద్దలు పాల్గొని కుల మతాల కతీతంగా ఘనంగా బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఏసురత్నం, జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు చిరంజీవి రెడ్డి, పాండురంగా రెడ్డి, కెంపుల బక్కన్న, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు చంద్రశేఖర్, విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో యువతకు అవకాశం ఇవ్వాలి



**-మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ యాదవ్...**

**శ్రీరంగాపురం అక్టోబర్ 1 : (మన వార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండలంలో రాబోయే స్థానిక ఎన్నికలలో యువతకు అవకాశం ఇవ్వాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థానిక ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా నాయకులు అందరూ ఆలోచించి యువతకి అవకాశం ఇచ్చే విధంగా కృషి చేయాలని,యువత కూడా సమాజ సేవ కోసం స్థానిక ఎన్నికల్లోకి పోటీ చేసేందుకు ఉత్సాహంగా ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు.

## కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**కల్వకుర్తి. అక్టోబర్ 1 మన వార్త ప్రతినిధి.**
కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గత పది రోజులుగా వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. బుధవారం శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అలంకరణలో భక్తులకు అమ్మవారిదర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు దంపతలచే కుంకుమార్చన, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం,చండీ మహా హెూమం నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి లు తెలిపారు. ఈ రోజు అమ్మవారిని జిల్లా పౌరసరఫరాల అధికారులు డిఎస్ ఓ నర్సింగ్ రావు,డిఎం రాజేందర్ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేంద్ర ర్ రెడ్డి కి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరందరినీ దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా మెమెంటో తో సన్మానం చేశారు. హిందూ ఐక్య వేదిక సంఘం సభ్యులు దసర పండుగ గురించి, హిందూ సంస్కృతి సంప్రదాయాల గురించి అవగాహన కల్పించారు. ఆదే రసంప్రదాయ బద్ధంగా దుస్తులు అలంకారం తో దేవాలయానికి వచ్చిన మహిళల కు బహుమతులు దాత రాచూరు రాంమోహన్ సహకారంతో అందజేశారు. ఆదే విధంగా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి కి బంగారు కిరీటం కోసం దొంతు రాంమోహన్ తులం బంగారం,గుండ మధుసూధన్ అర్ధ తులం బంగారం ఇవ్వడం జరిగింది అని వారిని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆనతరం పెద్ద మంగళ హారతి దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం కోలాటాలు దాండియా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబ తరుణ్ లు ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు,మహిళలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి ఉయ్యాల బహుకరించిన బంద్రుగొండ నివాసి రవి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 1 (మనవార్త ప్రతినిధి )**
పాల్వంచ మండలం పరిధి కేశవాపురం జగన్నాధపురం గ్రామంలోని లికనకదుర్గ దేవాలయం పెద్దమ్మ గుడికి బంద్రుగొండ గ్రామానికి చెందిన అనుగోజు రవి, సతీమణి. కళావతిదంపతులు సుమారు 60 వేల రూపాయల విలువగల ఉయ్యాలను బహూకరించారు. బుధవారం దేవాలయం ఆవరణలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ద్వారా ఈ ఉయ్యాలను దేవస్థానం చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు ,పాలక మండలి సభ్యులకు అప్పగించారు. దాతను అభినందించిన కొత్వాల పెద్దమ్మతల్లిదేవాలయానికిఉయ్యాలను. బహుకరించిన రవిని శాలువా కప్పి సత్కరించిన కొత్వాల. ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,పాలకమండలిసభ్యులు,మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,ఆర్టిఏ డైరెక్టర్ బాదర్ల జోషి, గ్రామస్తులు కొండం పుల్లయ్య, బండపెల్లి వెంకటనారాయణ,గంధం నరసింహారావు,దంతోజు కామాచారి,బాదర్ల నాగేశ్వరరావు,బానోతు బాలాజీ,పరిపూర్ణాచారి,శ్రావణి, స్రవంతి,తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయ అభివృద్ధికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న టాస్క్ సి.ఓ.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి...



**అక్టోబర్ 1, మన వార్త ప్రతినిధి.**
వెల్దండ మండలం నారాయణపూర్ తండా నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయాన్ని సందర్శించిన. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్.సి.సి.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది,ఈ సందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు నారాయణపూర్ హనుమాన్ దేవాలయానికి ఐదు లక్షల5,00,000 సహకారంలో బాగంగాఈరోజు మొదటగావిడతగా2,50,000రెండు లక్షల యాభైవేల చెక్ ను దేవాలయ కమిటి సభ్యులకు అందజేయడం జరిగిందనిదేవాలయాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలుఅనివాటిపునర్నిర్మాణాలు మనందరి బాధ్యత అని గుర్తు చేస్తూ,ఆలయాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందనితెలియజేశారు. ఆలయకమిటీసభ్యులుతండావాసులుమాట్లాడుతూమా దేవాలయ అభివృద్ధికి ఇచ్చిన మాటకై కట్టుబడి ఈరోజు మొదటగా 2,50,000 చెక్ నుమాకమిటీసభ్యులకుఅందజేశారని,ఇంత పెద్ద మొత్తంలో సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని,భగవంతుని ఆశీస్సులతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలనిమనస్ఫూర్తిగాకోరుకుంటున్నామనితెలియజేశారు. ఈకార్యక్రమంలోమాజీ వైస్ ఎంపీపీ గోపాల్ నాయక్,మాజీ సర్పంచ్ అంజ్య,ఆలయ కమిటీ సభ్యులు గోపి, బనావత్ తారాసింగ్, లక్ష్మీపతి, నరసింహ, తార్సింగ్ లతో పాటు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దుర్గామాత పూజలో పాల్గొన్న కూసన వీరభద్రం



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం, చుంచుపల్లి మన వార్త ప్రతినిధి, అక్టోబర్ 2:**
సింగరేణి పరిధిలోని పీవీకే-5 గనిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పండుగ పదో రోజు సందర్భంగా అమ్మవారిని శ్రీ మహిషాసురమర్దిని దేవి అలంకరణలో భక్తులు నేత్రపర్వంగా దర్శించుకున్నారు. సందర్భంలో బాబు క్యాంప్ మాజీ ఎంపీటీసీ, టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అవకాశం దక్కగా ఆయన మాట్లాడుతూ "అమ్మదయతో కార్మికులు, కుటుంబ సభ్యులు అందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలి. కరుణించమ్మా కనకదుర్గమ్మా" అని ఆకాంక్షించారు. తరువాత నైవేద్యంగా చక్రపొంగలి, పులిహోర, గారెలు, వడపప్పు సమర్పించి, తీర్థప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాతృమూర్తి మృతిపై కేటీఆర్ సంతాపం



**కల్వకుర్తి. అక్టోబర్ 1 మన వార్త ప్రతినిధి**
బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి డా. సి.లక్ష్మారెడ్డి మాతృమూర్తి శ్రీమతి చర్లకోల లక్ష్మమ్మ మరణించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సందర్భంలో డా. లక్ష్మారెడ్డి కి, వారి కుటుంబ సభ్యులందరికీ కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతినితెలియజేశారు. లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి...



**చిన్న శంకరం పేట అక్టోబర్ 1 ( మన వార్త ప్రతినిధి )** చికిత్స పొందుతూ వ్యక్తి మృతి మృతి చెందినట్లు చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు. మండల పరిధి శాలిపేట గ్రామానికి చెందిన బుస్సా రమేష్ అంబాజీపేట వద్ద రమేష్ కు చెందిన బైకులు కారు ఢీ కొట్టడంతో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుని భార్య యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణ గౌడ్ తెలిపారు.

## పశువైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పశువైద్యాధికారి..



**నార్సింగి అక్టోబర్ 1( మన వార్త ప్రతినిధి )** నార్సింగి మండల కేంద్రంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని మందుల, వాక్సినేషన్ రికార్డులను, మందుల నిల్వలు తదితర వాటిని పరిశీలించారు. అనంతరం డాక్టర్ ఎస్ వెంకటయ్య మాట్లాడుతూ ఆసుపత్రి పని తీరు కోసం ఆకస్మిక పర్యటన చేసినట్లు తెలిపారు. పర్యటనలో భాగంగా ఆసుపత్రిలోని రికార్డులను, ఇటీవల సరఫరా జరిగిన మందుల నిల్వలు, పరిసరాలను పర్యవేక్షించడం జరిగిందని, మండల పశు వైద్య అధికారి డాక్టర్ సుధాకర్, సిబ్బంది పని తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షా కాలంలో జీవాలు, పశువుల లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వాటికి సంబంధించిన అన్ని రకాల మందులు కేంద్రం లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఇటీవలే జిల్లాకు 42 లక్షల మందులు వచ్చాయని, అలాగే గొర్రెలు, జీవాల కోసం డివోర్మింగ్ మందులు కూడా వచ్చాయని, త్వరలోనే అన్ని మండలాలలో డివోర్మింగ్ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. సాధారణంగా వర్షా కాలంలో జీవాలలో వచ్చే పీపీఆర్, షిపాక్స్, ఎల్ఎస్డీటీ కి సంబంధించిన టీకాలు కూడా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఇస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మండల పశు వైద్య కేంద్రంలో గోపాల మిత్ర ఫజల్, అటెండర్ స్వామి ఉన్నారు.

# అక్రమంగా మాంసం విక్రయిస్తే చర్యలు తీసుకోండి



**–సీ ఐ వీరప్రసాద్ కు వినయోగదారుల సంక్షేమ సంఘం వినతిపత్రం అందజేత...**

**వేములవాడ అక్టోబర్ 01 ( మన వార్త ప్రతినిధి)** వేములవాడ,గాంధీ జయంతి, దసరా పండుగ ఒకే రోజు రావడంతో మాంసం దుకాణాలు, చికెన్ సెంటర్ లు కోళ్లను, గొర్లను కొస్తే చర్యలు తీసుకోవాలని కోరుతూ వినియోగదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. సిఐ వీరప్రసాద్ సానుకూలంగా స్పందించి గాంధీ జయంతి రోజున ఎవరు అక్రమంగా మాంసం విక్రాయాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నిమ్మశెట్టి రాజు, ఉపాధ్యక్షులు సయ్యద్ షబ్బీర్, కోశాధికారి నందగిరి చంద్రశేఖర్, లీగల్ అడ్వైజర్ మారుపాక నాగార్జున, కార్యవర్గ సభ్యులు గుడిసె ప్రవీణ్ లు పాల్గొన్నారు.

## కొత్త జైపాలన్నపై అభిమానం చాటుకున్న నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్

**–జైపాలన్న పుట్టినరోజు సందర్భంగా వికలాంగులకు అరటి పండ్ల పంపిణీ చేసిన వికలాంగుడు ఓదెల నరేష్...**

**వేములవాడ అక్టోబర్ 01 ( మన వార్త ప్రతినిధి )** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద ఒక మధ్యతరగతి కుటుంబనికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ బుధవారం మా దేవుడు కొత్త జైపాలన్న పుట్టినరోజు సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో అర్చన ఛేహించి తదనంతరం బీమేశ్వర ఆలయం ముందు ఉన్న వికలాంగులకు అరటి పండ్ల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది అని నరేష్ కోరుతున్నాడు ఇలా పంపిణీ ప్రతి సంవత్సరము జైపాలన్న పుట్టినరోజు సందర్భంగా పంపిణీ చేస్తున్నాను అని నరేష్ గత 8 సంవత్సరాలనుండి తన జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నాను అని నరేష్ కోరుతున్నాడు.నరేష్ చాలా నిరుపేద వికలాంగుడు అతని తల్లిదండ్రులు వృద్ధులు పని చేయని స్థితిలో ఉన్నారు అయినా జైపాలన్న మీద ప్రేమభిమానంతో అరటి పండ్లు పంపిణీ చేస్తున్నాను అని తెలిపారు జైపాలన్న ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మా వికలాంగుల పక్షాన మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని నరేష్ తెలిపారు....



# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు...



**నార్సింగ్ అక్టోబర్ 1( మన వార్త ప్రతినిధి )** ఒకే సువ్వేసి చందమామ... రెండేసి పువ్వేసి చందమామ... శివ పూజ వేళాయ చందమామ...శివుడు రాకపోయే చందమామ...అంటూ మహిళలు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు బుధవారం నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు బతుకమ్మ సంబరాలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు, అనంతరం బతుకమ్మలను గంగమ్మ ఒడిలో చేర్చి సాగనంపారు, ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు, చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా నూతన వస్త్రాలు మహిళలంతా ఒకే చోటకు చేరుకొని బతుకమ్మ పాటలు పాడుతూ ఆట ఆడారు.

## షాబాద్ మండలం నరెడ్ల గూడలో ఘనంగా బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ జన్మదిన వేడుకలు



**షాబాద్ నవంబర్ 1 (మన వార్త ప్రతినిధి )**కేక్ కట్ చేపించి శాలువాతో సన్మానించిన షాబాద్ బీసీ సేన మండల అధ్యక్షులు దయాకర్ చారి బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్కకృష్ణ జన్మదినం సందర్బంగా షాబాద్ మండలం నరెడ్లగూడ లోని తన ఫార్మ్ ల్యాండ్ దగ్గర జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో బీసీ సేన జిల్లా మీడియా అధ్యక్షులు గిరిబాబు షాబాద్ మండల అధ్యక్షులు దాయాకర్ చారి, యువజన అధ్యక్షులు బండ అజయ్, కార్యదర్శి, శివకుమార్, ఉపాధ్యక్షులు బాల్ రాజు, మన్మరి శ్రీశైలం, క్యామ నరాయణ, మాణిక్యం, మల్లేష్, శ్రీనివాస్ చారి,కడుమురు మాణిక్యం గౌడ్,మాధవ చారి, ప్రభాకర్ రెడ్డి,చెంద్రశేఖర్, విటలయ్య, మహేందర్ వివిధ గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు,

## దహన సంస్కారాలకు 15వేల ఆర్థిక సాయం అందజేత మనవత్వం ఇంకా మిగిలే ఉంది అని నిరూపిస్తున్న గొప్ప మనసున్న దాతలు



**–మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్...**

**వేములవాడ అక్టోబర్ 01 మన వార్త ప్రతినిధి)** బాలరాజుపల్లి గ్రామానికి చెందిన అక్కనపల్లి ప్రశాంత్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ నిన్న రాత్రి తుదిశ్వాస విడిచాడు. దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేని నిరుపేద కుటుంబం. మీవంతు ఏదైనా సాయం అందించండి అని వారి కుటుంబ సభ్యులు కోరడంతో ట్రస్టు మరియు ఇతర వాట్సాప్ గ్రూపులలో పోస్టు చేయడంతో దాతలు మానవత్వంతో స్పందించి అందించిన విరాళాలకు ట్రస్టు ద్వారా కొంత కలిపి మృతుని తండ్రి మల్లయ్య కు 15 వేల రూపాయలు దహన సంస్కారాల కొరకు అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారుమృతుని బంధువు నేదూరి రమేష్ మాట్లాడుతూ సమాచారం అందించిన 3 గంటలలోపే ట్రస్టు వారు స్పందించి వాట్సాప్ గ్రూపులలో పోస్టు చేసి దాతల నుండి విరాళాల రూపంలో జమ చేసి ఈరోజు 15 వేల రూపాయలు అందించిన ట్రస్టు వారికి బాలరాజుపల్లి గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామన్నారు ట్రస్టు సభ్యులు వొడ్యాల వేణు మాట్లాడుతూ దాతలు గొప్ప మనస్సుతో స్పందించి సాయం అందించిన దాతలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, నేదూరి రమేష్ ,నేదూరి దేవరాజు నేదూరి రాజు, నేదూరి బాబు నేదూరి నర్సయ్య పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ కి తన అభివృద్ధి పనులతో నిద్రకు దూరం చేస్తున్న ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి అక్టోబర్ 1 మన వార్త ప్రతినిధి** ప్రజల్లో ఉప్పల వెంకటేష్ కు పెరుగుతున్నఆధారణ మా ఎమ్మెల్యే ఉప్పల అంటున్న జనం కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామానికి చెందిన కొండేటి మంజుల వైఫ్ ఆఫ్ భాస్కర్ గౌడ్ మరియు గొడుగు వెంకటేష్ సన్నాఫ్ ఎల్లయ్య ఇండ్లుఅసంపూర్తిగాఆగిపోయిన ఇండ్లు కట్టుకోవడానికి ఇబ్బంది ఉందని తెలుసుకుని ఇద్దరికీ సిమెంట్ బ్యాగులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ అందచేశారు. ఈ సందర్భంగా సహాయం పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్ల పేర అది చేస్తుంది ఇది చేస్తుందని చెప్పుకోవడమే కానీ నిరుపేద ప్రజలకు మాత్రం సంక్షేమ పథకాలు అందడం లేదని తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి మిషన్ భగీరథ మాజీ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తమ ఇంటి కోసం 50 సంచుల సిమెంటు ఇవ్వడం చాలా గొప్ప విషయమని ఇలాంటి వ్యక్తి రాబోయే కాలంలో కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉంటే కల్వకుర్తి అభివృద్ధి జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు తాళ్ళ సురేష్ గౌడ్, వర్కకాల దేవయ్య , వడ్డే గణేష్, వడ్డే శివ,కొండేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ యూనియన్ నాయకులు



**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 01 ( మన వార్త ప్రతినిధి )** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన హరితను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, ప్రధాన కార్యదర్శి సామల గట్టు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, కోశాధికారులు అందే దేవేందర్, సయ్యద్ కలీం లతో పాటు జర్నలిస్టులు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డుల అంశాల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యవర్గం, ఇల్లంతకుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులతోపాటు కార్యవర్గం, ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంపత్ కుమార్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హెల్ప్ లైన్/ ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు



**–ప్రారంభించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్...**

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 01 ( మన వార్త ప్రతినిధి )** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో హెల్ప్ లైన్/ ఫిర్యాదుల కేంద్రం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ప్రారంభించారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో హెల్ప్ లైన్/ ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సర్పంచ్, వార్డ్ సభ్యులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు సలహాలు, సూచనలు అందిస్తారని, ఎన్నికల విషయమై ఫిర్యాదులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, తదితరులు పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో పాడి రైతులను ఆదుకున్న చైర్మన్ శీలం శ్రీనివాస్ రెడ్డి



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, అక్టోబర్ 1, మనవార్త.** యాదాద్రి జిల్లా రాజపేట మండలం సోమారం గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సంఘం మదర్ డైరీ పాడి రైతులకు పాల బిల్లులు పెండింగ్లో ఉన్నందున 240000 రూపాయలు తమ సొంత డబ్బులను పాడి రైతులకు పంపిణీ చేసిన సోమారం గ్రామ మదర్ డైరీ చైర్మన్ శీలం శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులకు సమయానికి బిల్లులు రాకపోవడంతో దసరా పండుగను దృష్టిలో ఉంచుకొని వారి ఖర్చులకు నిమిత్తం ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. తమకు తన సొంత డబ్బులు ఇచ్చినందుకు పాడి రైతులు శీలం శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా ఎడ్లబండ్లతో ర్యాలీ...




**వేములవాడ అక్టోబర్ 01 ( మన వార్త (ప్రతినిధి)** గత 25 సంవత్సరాల నుండి బిజెపి నాయకులు రామకృష్ణ ఆధ్వర్యంలో సాంప్రదాయ పద్ధతులలో పండుగలు నిర్వహించుకునేందుకు నిర్వచనంగా ప్రతి పండుగకు కార్యక్రమాలు నిర్వహించడం వారికి వారే సాటి ఈ సందర్భంగా ఎడ్లబండ్ల మరియు బైక్ కార్ ల ర్యాలీతో వేములవాడ పురవీధుల గుండా కాషాయ దళం తొక్కింది అన్నట్లు సేమియాత్ర కొనసాగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సంప్రదాయ పండుగలను సంప్రదాయ పద్ధతులలో సనాతన ధర్మాన్ని కాపాడుతూ పండుగలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మనోహర్, రాపెల్లి శ్రీధర్ కుమ్మరి శంకర్ రేగుల మల్లికార్జున్ సంటి అంజిబాబు బండ మల్లేశం వైభవ్ బాలరాజు సంటి మహేష్ పట్టణ కమిటీ నాయకులు సీనియర్ నాయకులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం



తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం కారణంగా రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. ఈ నేపథ్యంలో నేడు కోస్తాంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ప్రస్తుతం బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం వేగంగా బలపడుతోందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ రేపు తెల్లవారుజాము నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఆ తర్వాత కూడా ఇదే దిశలో ప్రయాణించి, 3వ తేదీన దక్షిణ ఒడిశా – ఉత్తర కోస్తాంధ్ర మధ్య తీరాన్ని దాటవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈ వాయుగుండం ప్రభావంతో గురు, శుక్రవారాల్లో తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు వివరించారు. దీనికి తోడు రాగల మూడు రోజుల పాటు తీరం వెంబడి గంటకు 30 కిలోమీటర్లకు పైగా వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరించారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచించారు. వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.



# అందరికీ చేరువగా విద్య



సమాజంలోని 'అందరికీ విద్య'ను అందుబాటులోకి తీసుకువచ్చే ప్రణాళికలో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఏర్పాటైంది. గత 43 ఏండ్లుగా వివిధ కారణాల వల్ల రెగ్యులర్ చదువుకు దూరమైన ఎందరినో ఈ విశ్వవిద్యాలయం అమ్మ ఒడిలా ఆదరించింది. కాగా, ఈ విశ్వవిద్యాలయం 26వ స్నాతకోత్సవం సెప్టెంబర్ 30న జరిగింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి అనేక ప్రత్యేకతలున్నాయి. ఈ విశ్వవిద్యాలయం ఎందరో ఐఏఎస్ అధికారులను తయారు చేసింది. ఆదివాసీ బిడ్డలకు విద్యను చేరువ చేసింది. అంతేకాదు, విద్యార్థులకు మూడు భాషల ద్వారా డిగ్రీ విద్యను అందిస్తున్న యూనివర్సిటీ ఇదే కావడం విశేషం. తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మీడియంలో విద్యతోపాటు సేవలు అందుతున్నాయి. దేశంలోనే మొట్టమొదట హెడ్‌క్వార్టర్స్ క్యాంపస్‌లో సైన్స్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసి బీఎస్సీ లాంటి సైన్స్ కోర్సులను ప్రారంభించింది. మహిళల కోసం ప్రత్యేకమైన రీజినల్ సెంటర్లను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం 6 ప్రత్యేక మహిళా అధ్యయన సెంటర్లను విద్యాలయం నిర్వహిస్తున్నది. విద్య ప్రైవేటీకరణ జరగడంతో చాలామంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ఆర్థిక భారం భరించలేక చదువు మానేసింద్రు. అట్లా చదువు ఆపేసినవారికి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అండగా నిలబడింది. వారిని విద్యావంతులుగా, ఉద్యోగస్థులుగా తీర్చిదిద్దింది.సామాజిక న్యాయం చేయాలనే బాధ్యతతో జైళ్లలోని ఖైదీలకు ఉచితంగా విద్యను అందిస్తున్నది. తెలంగాణలోని చర్లపల్లి కారాగారంలో ఖైదీలకు డిగ్రీ, పీజీ కోర్సుల ద్వారా విద్యనందిస్తున్నది. దేశ రక్షణ కోసం త్యాగాలు చేసే సైనికుల కోసం సికింద్రాబాద్‌లోని ఏవోసీ సెంటర్‌లో స్టడీ సెంటర్‌ను ఏర్పాటు చేసి వారికి ఉచిత విద్య అందిస్తున్నది. సైనికులతోపాటు వారి కుటుంబ సభ్యులూ డిగ్రీ, పీజీలు చేసే అవకాశం కల్పించింది. గ్రూప్–1, గ్రూప్–2, వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థుల కోసం తక్కువ వ్యయంతో పోటీ పరీక్షల మెటీరియల్‌ని వేలాది మంది నిరుద్యోగులకు అందిస్తున్నది. ఆధునిక అవసరాలకు అనుగుణంగా సాంకేతికతను ఉపయోగించి దూరప్రాంతాల్లోని వారు సైతం చదువుకోవడానికి వీలుగా వెబ్ రేడియో, టీ–శాట్, విద్య నిపుణ ఛానెల్, యూట్యూబ్ ద్వారా విద్యాబోధన చేస్తున్నారు. ప్రింట్ మెటీరియల్ అందించడమే గాకుండా కౌన్సెలింగ్ క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థులకు నిరంతరం అందుబాటులో బోధకులు ఉండేలా యూనివర్సిటీ చూస్తున్నది. సమకాలీన పరిస్థితుల్లో ప్రపంచం ఎదుర్కొంటున్న గ్లోబల్ వార్మింగ్, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి సవాళ్ల గురించి బీఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థులకు విభిన్నమైన జనరిక్ కోర్సుల ద్వారా దేశాభివృద్ధికి అవసరమైన సమకాలీన అంశాలను బోధిస్తున్నది. సాంకేతికతను ఉపయోగించి అడ్మిషన్ రిజిస్ట్రేషన్ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై సర్టిఫికెట్లు అందుకునే వరకు ఆన్‌లైన్ ద్వారానే విద్యార్థులకు సేవలందిస్తున్నది. గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తున్నది. 2025–2026 సంవత్సరంలో ప్రివెంటివ్ ట్రైబ్స్ చెంచు, గోండు, కొల్లాం, తౌటి కొండారెడ్డి, కోయ జాతులైన ఆదిమ తెగలకు, దివ్యాంగులకు ఉచితంగా విద్యను అందిస్తున్నది. ఉట్నూరు, ఆసిఫాబాద్ లాంటి మారుమూల ప్రాంతాల్లో సైతం స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసి విద్యార్థుల వద్దకే విద్యను తీసుకొచ్చిన ఘనత అంబేద్కర్ యూనివర్సిటీకి దక్కుతుంది. ఈ విశ్వవిద్యాలయంలో చదువుకున్న అనేక మంది విద్యార్థులు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారు. వారిలో ఐఏఎస్ అధికారులు కూడా ఉండటం విశ్వవిద్యాలయ ఘనతకు నిదర్శనం. ఇక్కడ చదువుకున్నవారిలో సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్, సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి తదితరులున్నారు. వీళ్లేగాకుండా వివిధ విశ్వవిద్యాలయాల్లో ఆచార్యులుగా పనిచేస్తున్నవారిలో అంబేద్కర్ వర్సిటీ విద్యార్థులు ఎందరో ఉన్నారు. ఇప్పటి వరకు దాదాపు ఆరు లక్షల మంది విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయం నుంచి పట్టాలందుకున్నారు. ఇంత వరకు జరిగిన 25 స్నాతకోత్సవాల్లో అనేక మంది నిపుణులకు డాక్టరేట్ ఇచ్చి యూనివర్సిటీ సత్కరించింది. అట్లా డాక్టరేట్ పొందినవారిలో ఆరుద్ర, ఆత్రేయ, దేవులపల్లి రామానుజరావు లాంటి తెలుగు సాహితీవేత్తలున్నారు. వర్సిటీ 26వ స్నాతకోత్సవం సందర్భంగా గవర్నర్, విశ్వవిద్యాలయ చాన్స్‌లర్ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా వాగ్గేయకారులు గోరటి వెంకన్న, సుప్రసిద్ధ విద్యావేత్త ప్రేమ్ రావత్‌లు గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు.

# సంక్షేమ విద్యార్థుల సమస్యలు పట్టవా?



పేరు గొప్ప..ఊరు దిబ్బ అన్న చందంగా ఉంది సర్కారు వ్యవహరిస్తున్న తీరు. సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు అర్థాకలితో ఉంటున్నారని, వారికి మెనూ పెంచి నాణ్యమైన భోజనం అందిస్తామని చెప్పిన పాలకులు దాని అమలుకు పూనుకోవడం లేదు. ఇటీవల కాలంలో వసతిగృహాల్లో ఫుడ్ పాయిజన్ జరిగి రాష్ట్ర వ్యాప్తంగా చాలామంది విద్యా ర్థులు చనిపోయారు. ఇంకా అనేకమంది ఆస్పత్రుల పాల య్యారు. దీంతో ప్రభుత్వం స్పందించి డైట్ చార్జీలు పెంచి నాణ్యమైన పోషకాహారం అందిస్తామని హామీ నిచ్చింది. ఇక హాస్టల్స్‌లో ఫుడ్ పాయిజన్ అనేది లేకుండా చేస్తామని గొప్పలకు పోయింది.తీరా చూస్తే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాల్లో 7,65,705 మంది విద్యార్థులు నివాసం ఉంటున్నారు. పదినెలల క్రితం డైట్‌చార్జీలు పెంచేందుకు అప్పటి బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి, ప్రస్తుత టీజీపీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం ఆధ్వర్యంలో వేసిన ఉన్నతాధికారుల కమిటీ ప్రతిపాదనల మేరకు డైట్ చార్జీలు నలభైశాతం పెంచింది. ఉన్నతాధికారుల కమిటీ జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) సూచనలను పరిగణలోకి తీసుకుని, చివరిసారిగా 2017లో మెస్ చార్జీలు పెంచినప్పుడు నిత్యావసరాల ధరలు, ప్రస్తుతం రెండురెట్లు పెరిగిన ధరలను బేరీజు వేసుకొని, సుమారు 22 రకాల నిత్యవసరాల ధరలను అధ్యయనం చేసింది. పలు సూచనలతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు డైట్ చార్జీలు పెంచాలని, వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణకు 200శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెటంచివ్వాలని ఉన్నతాధికారుల కమిటీ ప్రభుత్వం ఎదుట పలు ప్రతిపాదనలతో కూడిన రిపోర్ట్‌ను అందించింది. ఉన్నతాధికారుల కమిటీ మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని సూచన చేస్తూనే, ప్రతినెలా వసతిగృహాలకు గ్రీన్‌ఛానల్ ద్వారా డైట్ బిల్లులు చెల్లించాలని ఉన్నతాధికారుల కమిటీ కోరింది. అప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్‌పాయిజన్ ఘటనల్లో భాగంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్‌లో విద్యార్థిని మరణించాడు. దీంతో ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను దారి మళ్లించడం కోసం డైట్ చార్జీలు పెంచుతూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసినట్టు తెలుస్తోంది. లేదంటే ఇంతవరకు ఆచరణకు ఎందుకు దిగలేదు? ప్రతినెలా డైట్‌చార్జీలు చెల్లించకుండా, విద్యార్థులకు పెంచిన డైట్‌చార్జీలతో డైట్ అందించడం సాధ్యపడదు. గతం కంటే నేడు పెరిగిన చార్జీలతో విద్యార్థులకు డైట్ అందిస్తున్న కారణంగా సంక్షేమ వసతి గృహాధికారులకూ డైట్‌చార్జీలు సకాలంలో చెల్లించకపోవడంతో అదనపు భారంగా మారింది. ఫైనాన్షియర్స్‌ల దగ్గర వడ్డీలు, ఇఎంఐలతో పర్సనల్ లోన్లు తీసుకుని రెగ్యులర్ మెనూ ప్రకారం భోజనం అందించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇంకా రాష్ట్రంలో సుమారు 2300 ఎస్సీ,ఎస్టీ, బీసీ వసతి గృహాలు, 400కు పైగా గురుకులాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. ప్రయివేటు బిల్డింగ్ ఓనర్లకు కిరాయిలు చెల్లించకపోగా బిల్డింగులకు తాళాలు వేసిన సందర్భాలు లేకపోలేదు. బిల్డింగులు ఖాళీ చేసి వెళ్లిపోవాలని ఓనర్లు తగువుకు దిగుతున్న ఘటనలు చూస్తున్నాం. కనీసం కరెంట్ బిల్లులు చెల్లించకపోయినా డిస్కంలు నిరంతరాయంగా పవర్ సప్లరు చేస్తున్నాయి. సంక్షేమ వసతి గృహాలకు, గురుకులాలకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పాలు, కోడిగుడ్లు,చికెన్, అరటిపండ్లు అందించే టెండరుదారులు తమ బిల్లులు చెల్లించకపోవడంతో చేతులెత్తేశారు. కొన్నిచోట్ల పదిహేను రోజులకు సరిపడా ఒకేసారి కూరగాయలు వేస్తే మురిగిన సందర్భాలూ లేకపోలేదు. ప్రభుత్వం ఇటు టెండర్ దారులకు, బిల్డింగ్ ఓనర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో గృహాల అధికారులు, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులపైన వారు తీవ్రఒత్తిడి తీసుకొస్తున్నారు. ఇవన్నీ కూడా సంక్షేమ హాస్టల్స్ దయనీయ పరిస్థితిని తెలుపుతున్నది. దీంతో ప్రతియేటా వసతి పొందే విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోంది. నాణ్యతలేని భోజనం, అపరిశుభ్ర పరిసరాలు, వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు, అధికారుల నిర్లక్ష్యం, చాలీచాలని తిండి కారణంగా తల్లిదండ్రులు విసుగెత్తి విద్యార్థులను ఇండ్లకు తీసుకెళ్తున్నారు. వసతి గృహాల్లో, గురుకులాల్లో ప్రతి యేటా నిర్వహణ కోసం కేటాయించే బడ్జెట్ కూడా ఇవ్వకపోవడంతో శానిటేషన్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాత బిల్డింగులు శిథిలావస్థకు చేరడంతో పెచ్చు లూడి పడుతున్నాయి. వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి వసతి గృహాలపై దృష్టి సారించి తగు సదుపాయాలు కల్పించాలి. ఇచ్చిన హామీల మేరకు వాటి అభివృద్ధికి సహకరించాలి. అలాగే విద్యార్థులకు, తల్లిదండ్రులకు హాస్టల్స్‌పై నమ్మకం సన్నగిల్లకుండా చూడాలి. లేదంటే రానున్న రోజుల్లో వసతి గృహాలు మూతపడే పరిస్థితి దాపురిస్తుంది. అలా జరగకుండా ఉండాలంటే భావిభారత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వారి అవసరాలకు సరిపడా నిధుల్ని బడ్జెట్‌లో కేటాయించి విడుదల చేయాలి.

# 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చాం



**- విజయనగరం జిల్లాలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు..**
**- సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్న సీఎం..**
**- రైతుల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్నామని వెల్లడి...**

ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా తమ ప్రభుత్వం ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని, మానవతా దృక్పథంతో సంక్షేమ పాలన అందిస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విజయనగరం జిల్లా దత్తి గ్రామంలో నిర్వహించిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి నెలా ఒక గ్రామానికి నేరుగా వచ్చి పింఛన్ల పంపిణీని పర్యవేక్షిస్తున్నానని, అందులో భాగంగానే దత్తి గ్రామానికి వచ్చానని చంద్రబాబు తెలిపారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రంలో కేవలం రూ.500 మాత్రమే పింఛను ఇస్తున్నారని, కానీ ఏపీలో మాత్రం తాము అత్యధికంగా అందిస్తున్నామని పోల్చి చెప్పారు. రాష్ట్రంలో ప్రతి వంద మందిలో 13 మందికి పింఛను అందుతోందని, అందులో 59 శాతం మహిళలేనని వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన "సూపర్ సిక్స్" పథకాలను సూపర్ హిట్ చేశామని, అన్ని హామీలను అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. మహిళల కష్టాలు తీర్చేందుకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. "స్త్రీ శక్తి" పథకం కింద ఆగస్టు 15న ప్రారంభించిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కేవలం 45 రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా 10 కోట్ల మంది మహిళలు వినియోగించుకున్నారని తెలిపారు. డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చిందే తెలుగుదేశం ప్రభుత్వమని గుర్తుచేశారు. రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని చంద్రబాబు అన్నారు. ఇప్పటికే రైతు భరోసా కింద ప్రతి రైతుకు రూ.6,000 జమ చేశామని, త్వరలోనే మరో రూ.14,000 అందిస్తామని హామీ ఇచ్చారు. యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదని చెబుతూ, ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించామన్నారు. ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని తెలిపారు. రాష్ట్రానికి ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, వీటి ద్వారా 9 లక్షల ఉద్యోగాలు వస్తాయని సీఎం ధీమా వ్యక్తం చేశారు.

# ప్రియుడి ఎదుటే ప్రియురాలిపై సామూహిక అత్యాచారం



**- ప్రియుడిని బెదిరించి.. అతని కళ్లెదుటే ప్రియురాలిపై ముగ్గురు సామూహిక అత్యాచారం..**
**- అత్యాచారానికి పాల్పడినవాళ్లు టీడీపీ కార్యకర్తలు కావడం గమనార్హం..**

చిత్తూరు జిల్లాలో అమానుషం జరిగింది. ప్రియుడిని బెదిరించి.. అతని కళ్లెదుటే ప్రియురాలిపై ముగ్గురు సామూహిక అత్యాచారం చేశారు. గత నెల 25వ తేదీన జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కాగా, అత్యాచారానికి పాల్పడినవాళ్లు టీడీపీ కార్యకర్తలు కావడం గమనార్హం. వివరాల్లోకి వెళ్తే.. చిత్తూరు జిల్లా మూరకంబట్టు సమీపంలోని నగరవనంలో ప్రేమికులు, సామాన్య ప్రజలు సేద తీరుతుంటారు. ఇలా గత శనివారం నాడు ఓ ప్రేమికుల జంట సరదాగా మాట్లాడుకునేందుకు నగరవనం వచ్చారు. అయితే వీరిని టీడీపీ కార్యకర్తలైన ముగ్గురు యువకులు హేమంత్, మహేశ్, కిశోర్ టార్గెట్ చేశారు. ఆ ప్రేమ జంట వద్దకు వెళ్లిన యువకులు తమను ఫారెస్ట్ సిబ్బందిగా పరిచయం చేసుకున్నారు. ఆ ప్రేమ జంట సన్నిహితంగా ఉన్న ఫొటోలు, వీడియోలు తీసి వాళ్ల తల్లిదండ్రులకు పంపిస్తామని బెదిరించారు. ఆ ముగ్గురులో ఒకరు ప్రేమజంటలోని అబ్బాయిని "మా మేడమ్ మిమ్మల్ని పిలుచుకురమ్మన్నారని" దూరంగా పిలుచుకొని వెళ్లగా మరో ఇద్దరు ఆ మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టారు. ఆ అమ్మాయి కేకలు వేయగా ఒకడు నోరు నొక్కి పట్టుకోగా , మరొకడు అత్యాచారం చేశాడు. ఇలా ముగ్గురు మార్చి మార్చి ఆ బాలికను రేప్ చేశారు. అక్కడి నుంచి వెళ్లే సమయంలో బాలుడి మెడలోని గోల్డ్ చైన్ను లాక్కెళ్లిపోయారు. ఈ విషయాన్ని ప్రేమజంట తమ కుటుంబసభ్యులకు చెప్పారు. దీంతో బాలిక స్వగ్రామం బండపల్లి వారికి తెలిసి నగరవనం దగ్గర కాపుకాశారు. నిన్న మధ్యాహ్నం ఆ కామాంధులను గుర్తించి ఆముగ్గురికి దేహశుద్ధి చేయగా ఒకడు తప్పించుకొని పారిపోయాడు. మిగిలిన ఇద్దరిని చిత్తూరు తాలూకా పోలీసులకు అప్పగించారు. కానీ.. నిందితులు టీడీపీకి చెందిన వారే కావడంతో రాజీ కోసం టీడీపీ కార్పొరేటర్ నవీన్ కుమార్ రంగంలోకి దిగి బెదిరింపులకి దిగాడు. దాంతో బాలిక తల్లిదండ్రులు కేసు పెట్టేందుకు వెనకడుగు వేశారు. ఈ సాకుతో పోలీసులు చేతులు దులుపుకునేందుకు యత్నించారు. అయితే ఈ విషయం సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో బాధితురాలి ఇంటికెళ్లిన పోలీసులు ఆమె స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. అనంతరం ఆమెను చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలోని వన్ స్టాఫ్ సెంటర్ తరలించారు. బాధితురాలు మైనర్ కావడంతో గ్యాంగ్ రేప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో పాటు పోక్సో కేసు పెట్టారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని చిత్తూరు డీఎస్పీ సాయినాథ్ తెలిపారు. ఈ కేసుకు రాజకీయ రంగులు పులమొద్దని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేయవద్దని కోరారు.

# ఈ కేసులన్నీ ఒక్క రోజులో పోయేవే



**- తనపై అక్రమ కేసులు పెట్టారు..**
**- జగన్ కోసం ఎన్ని కేసులైనా ఎదుర్కొంటామని వ్యాఖ్య..**
**- రాబోయేది జగనన్న ప్రభుత్వమేనని ధీమా...**
**- మిథున్ రెడ్డి..**

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయి, బెయిల్‌పై జైలు నుంచి విడుదలైన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అధికార కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తనపై పెట్టినవి అక్రమ కేసులని, వీటిని చూసి భయపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. జైల్లో తనను ఒక ఉగ్రవాదిలా చూశారని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, రాష్ట్రంలో మళ్లీ రాబోయేది జగనన్న ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. జైలు నుంచి బయటకు వచ్చిన అనంతరం మిథున్ రెడ్డి ఓ ఛానెల్‌తోమాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మమ్మల్ని వేధించడం, మాపై కేసులు పెట్టడం మామూలే. కేవలం మమ్మల్ని మానసికంగా ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతోనే ఈ అక్రమ కేసులు పెట్టారు. ఇలాంటి వాటికి భయపడతామని అనుకుంటే అది వారి భ్రమే అవుతుంది. ఇవన్నీ ఒక్కరోజులోనే వీగిపోయే కేసులు" అని ఆయన కొట్టిపారేశారు. రెండున్నర నెలల పాటు జైలు జీవితం గడపాల్సి వచ్చిందని, అక్కడ తనను చాలా ఇబ్బందులకు గురి చేశారని మిథున్ రెడ్డి తెలిపారు. అయితే, తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనకు, తమ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలిచారని పేర్కొన్నారు. "మా అధినేత జగన్ మా వెంటే ఉన్నారు. మా కుటుంబానికి ఎవరికీ ఇవ్వని గుర్తింపు ఇచ్చారు. ఆయన కోసం, మళ్లీ జగనన్న ప్రభుత్వాన్ని తీసుకురావడం కోసం ఎన్ని కేసులైనా ఎదుర్కొంటాం, ఎన్ని ఇబ్బందులైనా భరిస్తాం" అని ఆయన అన్నారు. కోర్టు ఆంక్షల కారణంగా కేసు గురించి ఎక్కువగా మాట్లాడలేనని, ఎన్ని కష్టాలు పెట్టినా అధైర్యపడేది లేదని ఆయన తేల్చిచెప్పారు.

# పని చేయకపోతే ప్రజల ముందే నిలబెడతా



**- ఉత్తరాంధ్రకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం..**
**- కూటమి అధికారంలోకి వస్తూనే ఈ ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నాం..**
**- ప్రతీ నియోజకవర్గంలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నాం..**
**- లంచాలు లేకుండా ప్రజలకు సుపరిపాలన అందించే బాధ్యత తీసుకున్నాం..**
**- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు..**

విజయనగరం : జిల్లాలోని గజపతినగరం నియోజకవర్గం దత్తి గ్రామంలో పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొని ప్రసంగించారు. ఉత్తరాంధ్రకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం చేపట్టామని తెలిపారు. ఎప్పుడో పూర్తి కావాల్సిన ప్రాజెక్టును కూడా గత పాలకులు ఆలస్యం చేశారని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వస్తూనే ఈ ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. 2026 ఆగష్టుకు భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ ప్రాంతానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తాయని... ప్రతీ నియోజకవర్గంలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని సీఎం తెలిపారు. సంక్షేమం ఇవ్వడమే కాదు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని... చివరి రక్తపు బొట్టు వరకూ ప్రజల కోసమే పనిచేస్తానని స్పష్టం చేశారు. ప్రజలకు కష్టాలు లేని, ఇబ్బందులు లేని సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. లంచాలు లేకుండా ప్రజలకు సుపరిపాలన అందించే బాధ్యత తీసుకున్నామన్నారు. వాట్సప్ ద్వారా పౌరసేవలు అందిస్తున్నామని... రహదారులను కూడా బాగు చేస్తున్నామని చెప్పారు. ఇచ్చే సంక్షేమం, చేసే అభివృద్ధి వల్ల ఆర్థికంగా వృద్ధిలోకి వచ్చిన వారు సమాజంలో అట్టడుగున ఉన్నవారిని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. పీ4 ద్వారా 1 లక్ష మంది మార్గదర్శకులు 10 లక్షల మంది పేదల్ని వృద్ధిలోకి తెస్తారన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించి మెరుగైన జీవన ప్రమాణాలు అందించడానికే పీ4 కార్యక్రమమని వెల్లడించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఆడబిడ్డలకు స్వేచ్ఛ, రక్షణ కల్పించటంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు సీఎం. ప్రజలు ఆశీర్వదిస్తేనే టీడీపీ, జనసేన, బీజేపీలు కూటమిగా ప్రభుత్వం ఏర్పాటు చేశాయన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు. ప్రజలకు సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులదని తెలిపారు. బాగా పనిచేయకపోతే గతంలో తిట్టేవాడినని ఇప్పుడు ప్రజల ముందు నిలబెడతా వార్నింగ్ ఇచ్చారు. ప్రజల బాగోగుల కోసం నిర్దిష్టమైన విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# రూ.1999కే తిరుపతికి విమాన టికెట్!




**- రాజమండ్రి నుంచి తిరుపతికి విమాన సర్వీసులు..**

రాజమండ్రి నుంచి తిరుపతికి విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి. పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ఈ సర్వీసులను బుధవారం నాడు వర్చువల్‌గా ప్రారంభించారు. రాజమండ్రి నుంచి తిరుపతికి మధ్య అలయన్స్ ఎయిర్ కంపెనీ విమాన సర్వీసులు నడిపించనుంది. వారానికి మూడు రోజులు ఈ విమాన సర్వీసులను నడిపిస్తారు. మంగళ, గురు, శనివారాల్లో ఈ విమాన సర్వీసులు ఉంటాయి. ఇవాళ తొలి విమానం ఉదయం 7.40 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి 9.25 గంటలకు రాజమండ్రి చేరుకుంది. ఇక ఉదయం 9.50 గంటలకు రాజమండ్రి నుంచి బయల్దేరి 11.20 గంటలకు తిరుపతి చేరుకుంది. కాగా, ఈ విమాన సర్వీసులను వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. దేవీ నవరాత్రుల్లో తిరుపతికి విమాన సర్వీసులు ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. విమాన టికెట్ ధర మొదటి 35 సీట్లకు రూ.1999గా నిర్ణయించారని.. తర్వాత 35 సీట్లకు రూ.4 వేలుగా ఉండనుందని తెలిపారు. ఈ ఆఫర్ మూడు నెలల పాటు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఢిల్లీ, ముంబైకి ప్రారంభించిన విమాన సర్వీసులు ఫుల్ అవుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో షిర్డీ, వారణాసి, కొచ్చి తదితర ప్రాంతాలకు విమాన సర్వీసులు ప్రారంభిస్తామని ప్రకటించారు.

# ప్రియురాలిని హత్య చేసి.. అనంతరం ప్రియుడు ఆత్మహత్య



ప్రేమించిన యువతిని చంపి.. ప్రియుడు బలవన్మరణానికి పాల్పడ్డ ఘటన ఏపీలో కలకలం రేపింది.. షాపింగ్‌కి అని వెళ్లిన ప్రియురాలిని ప్రియుడు హత్య చేశాడు .. అనంతరం అతను ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొంటున్నారు. ఈ ఘటన రెండు కుటుంబాల్లో విషాదం నింపింది.. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా సామర్లకోట మండలంలో ప్రేమికుల మృతి కలకలం రేపింది.. కాకినాడ జిల్లా సామర్లకోట మండల పరిధిలోని పనసపాడు గాడేరు కాలువ గట్టుపై పదిహేడేళ్ళ మైనర్ బాలికను హత్య చేసి హుస్సేన్ పురం సమీపంలోని రైలు కిందపడి 19 ఏళ్ల యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. గొల్లప్రోలు మండలం దుర్గాడకు చెందిన బాలిక కాకినాడలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. రోజు బస్సులో వెళ్లొచ్చేది. బాలిక తొమ్మిదో తరగతి చదువుతున్న సమయం నుండి అదే గ్రామానికి చెందిన యువకుడికి ప్రేమ వ్యవహారం నడుస్తున్నట్టు తెలుస్తుంది. రెండ్రోజుల పాటు వీకెండ్ ఎగ్జామ్స్ ఉన్నాయని కాకినాడలోని బాలిక పెదనాన్న ఇంటికి వెళ్ళింది. బాలిక మంగళవారం సాయంత్రం నుండి కనిపించకపోవడంతో కుటుంబసభ్యులు తెలిసిన చోట్ల వెతికారు.అయితే ఈరోజు ఉదయం బాలికను హత్య చేశారన్న విషయం తెలుసుకున్న బంధువులు ఘటన స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. బాలిక హత్యపై విచారణ చెయ్యాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలికను అత్యంత కిరాతకంగా బ్లేడుతో గొంతుకోసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.అయితే బాలికను ప్రేమిస్తున్న అశోక్ సామర్లకోట మండలం గూడపర్తి సమీపంలో అశోక్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోవడంతో బాలికను అశోక్ చంపి తాను ఆత్మహత్య చేసుకున్నాడనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్నామని పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు తెలిపారు. ఇద్దరిదీ హత్యనా..? లేదంటే కావాలని ఆత్మహత్య చేసుకున్నారా..? అనే కోణంలో పోలీసలు దర్యాప్తు చేస్తున్నారు. అయితే, బాలిక మంగళవారం సాయంత్రం షాపింగ్ కోసం కాకినాడ వెళ్లిందని.. ఆమెను యువకుడు బైక్‌పై ఎక్కించుకుని తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఆ తర్వాత ఏం జరిగిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎర్ర అరటిపండ్లు ఆరోగ్యానికి ఎంత మంచివంటే?




మనకు సంవత్సరమంతా ఎక్కువగా లభించే పండ్లల్లో అరటి పండు కూడా ఒకటి. అరటి పండును చాలా మంది కూడా చాలా ఇష్టంగా తింటారు. పైగా ఈ అరటిపండ్లు అందరికి అందుబాటు ధరల్లో లభిస్తూ ఉంటాయి.ఇంకా వీటిలో చాలా రకాలు ఉంటాయి. ఇక వాటిలో ఎర్ర అరటి పండ్లు కూడా ఒకటి. ఈ ఎర్ర అరటిపండ్ల పైతొక్క ఎర్రగా ఉంటుంది. పైగా ఈ అరటి పండ్లు కూడా చాలా రుచిగా ఉంటాయి. ఇతర అరటిపండ్ల లాగే ఎర్ర అరటిపండ్లు కూడా మన ఆరోగ్యానికి చాలా రకాలుగా మేలు చేస్తాయి. వీటిలో ఎన్నో పోషకాలు దాగి ఉన్నాయి.ఈ ఎర్ర అరటి పండ్లను క్రమం తప్పకుండా 21 రోజుల పాటు తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి చాలా మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.ఎర్ర అరటిపండ్లను ప్రతి రోజూ తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ప్రతి రోజూ ఎర్ర అరటిపండ్లను తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం బాగా మెరుగుపడుతుంది. దద్దుర్లు, దురద ఇంకా చర్మం పొడిగా మారడం వంటి లక్షణాలు తగ్గుతాయి. ఇంకా అలాగే ఎర్ర అరటిపండ్లను తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. కంటి సమస్యలు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. ఇంకా అలాగే ఎర్ర అరటిపండ్లను తీసుకోవడం వల్ల సంతాన లేమి సమస్యలు తగ్గుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నేటి కాలంలో చాలా మంది కూడా సంతానలేమి సమస్యలతో బాధపడుతున్నారు. ఇలాంటి వారు ఎర్ర అరటిపండ్లను ప్రతి రోజూ తీసుకోవడం వల్ల సంతానలేమి సమస్యలు తగ్గుతాయని త్వరగా సంతానం కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.ఇంకా అలాగే ఈ ఎర్ర అరటిపండ్లను తీసుకోవడం వల్ల నాడీ మండల వ్యవస్థ కూడా చాలా చురుకుగా పని చేస్తుంది. నరాల సంబంధిత సమస్యలు ఇంకా మూర్ఛ వంటి సమస్యలు తగ్గుతాయి. వీటిలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు నాడీ మండల వ్యవస్థను మెరుగుపరచడంలో బాగా సహాయపడతాయి. ఈ విధంగా ఎర్ర అరటిపండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని ఇతర అరటిపండ్లు లాగే వీటిని కూడా ఆహారంలో భాగంగా తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## రోగనిరోధక శక్తికి బలాన్నిచే ఆహారాలు




సీజన్ మారేకొద్దీ జలుబు, దగ్గు వంటి సమస్యలు తలెత్తడం సర్వసాధారణం. చలికాలంలో జలుబు, ఫ్లూతో బాధపడుతున్నట్లయితే మీ రోగనిరోధక శక్తి బలహీనంగా ఉందని అర్థం.రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్న వారు మాత్రమే తరచుగా వ్యాధుల బారిన పడుతుంటారు. అందుకే ఈ కాలంలో ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. శరీరాన్ని లోపలి నుంచి వెచ్చగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు రాకుండా నివారించుకోవచ్చు. చలికాలంలో శరీరం ఫిట్‌గా ఉండాలంటే పోషకాహారం తీసుకోవాలి. కాలానుగుణ ఆహారాన్ని తినడం వల్ల వ్యాధుల ప్రమాదాన్ని నివారించవచ్చు. ఫలితంగా శరీరాన్ని లోపలి నుంచి నుంచి వెచ్చగా ఉంచుకోవచ్చు. అటువంటి ఆహారాల్లో క్యారెట్లు ముందు వరుసలో ఉంటాయి. క్యారెట్లు ఏడాది పొడవునా లభిస్తుంటాయి. అయితే, శీతాకాలంలో తాజా క్యారెట్లను తినడం వల్ల అనేక వ్యాధుల నుంచి మిమ్మల్ని కాపాడుకోవచ్చు. క్యారెట్‌లో బీటా కెరోటిన్ ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఆహారంలో ఆవపిండిని తీసుకోవాలి. ఆవపిండిలో విటమిన్ ఎ, సి, కె ఉంటాయి. ఆవాల్లో ఫోలేట్, ఫైబర్ కూడా అధిక మొత్తంలో ఉంటుంది. చలికాలంలో ఈ కూరగాయలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. ఈ సీజన్‌లో ఆవాలతో పాటు మెంతికూరను కూడా తినొచ్చు. మెంతికూరలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. మెంతుల పొడిని వివిధ వంటలలో కూడా ఉపయోగించవచ్చు. నువ్వులు శీతాకాలంలో తప్పనిసరిగా తినవల్సిన పదార్థం. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, ఖనిజాలు ఉంటాయి. చలికాలంలో శరీరం వెచ్చగా ఉండాలంటే నువ్వుల లడ్డూ తినవచ్చు. శీతాకాలంలో పాలకూర తినాలి. పాలకూరను శీతాకాలపు సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. పాలకూరలో ఐరన్, విటమిన్ ఎ, సి అధికంగా ఉంటాయి. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ సహాయపడుతుంది.

## షుగర్ ఉన్నవారు చియా సీడ్స్ తీసుకుంటే ఏమి అవుతుందో తెలుసా?




డయాబెటిస్ ఉన్నవారు తీసుకొనే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే డయాబెటిస్ నియంత్రణలో ఆహారం అనేది కీలకమైన పాత్రను పోషిస్తుంది.డయాబెటిస్ ఉన్నవారు చియా సీడ్స్ తీసుకుంటే ఏమి అవుతుందో తెలుసుకుందాం. ఒకప్పుడు చియా సీడ్స్ చాలా అరుదుగా లభించేవి. కానీ ప్రస్తుతం చాలా విరివిగా లభిస్తున్నాయి.అంతేకాకుండా మారిన జీవనశైలి పరిస్థితుల కారణంగా మనలో చాలా మంది చియా సీడ్స్ లో ఉన్న ప్రయోజనాల కారణంగా తీసుకోవటం ప్రారంభించారు. చియా సీడ్స్ లో డైటరీ ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. అందువల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారిలో అధిక బరువు సమస్య కూడా ఎక్కువగా ఉంటుంది. అటువంటి వారికి చియా సీడ్స్ బాగా సహాయపడతాయి. చియా సీడ్స్ తీసుకోవటం వలన కడుపు నిండిన భావన ఎక్కువసేపు ఉండి తినాలనే కోరిక కూడా ఉండదు. దాంతో బరువు తగ్గుతారు. ఈ గింజలు గ్లూటెన్ రహితంగా ఉంటాయి. ఈ గింజలలో యాంటీ ఆక్సిడెంట్లు, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, ఫైబర్ మరియు మెగ్నీషియం సమృద్ధిగా ఉండుట వలన డయాబెటిస్ సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. చియా విత్తనాలు గ్లూకోజ్ మరియు ఇన్సులిన్ టాలరెన్స్‌ను మెరుగుపరచడంలో సహాయపడతాయి. చియా సీడ్స్ లో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారిలో చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ పెరుగుతూ ఉంటుంది. అలా కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా చియా సీడ్స్ సహాయపడతాయి. అలాగే చియా విత్తనాలలో ఉండే యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడంలో మరియు ఆక్సీకరణ ఒత్తిడిని నిరోధించడంలో సహాయపడతాయి. ఒక గ్లాస్ నీటిలో పావుస్పూన్ చియా సీడ్స్ వేసి మూడు గంటలు నానబెడితే గింజలు బాగా ఉబ్బి జెల్లీలా మారతాయి. వీటిని సలాడ్స్, మజ్జిగ వంటి వాటిలో కలుపుకొని తీసుకోవచ్చు.

## రాత్రి వేళ ప్రశాంతంగా నిద్రపోవాలంటే..!



ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు హెల్త్ కి తరువాత బ్యూటీ కి చాలా ఇంపార్టన్స్ ఇవ్వడం సర్వ సాధారణం. ముఖ్యం గా ఫేస్ ని చాలా జాగ్రత్తగా కాపాడుకుంటారు. వీరి కోసమే ఈ చిన్న సలహా. సాధారణంగా ఇప్పుడు ఎవరి ఇంట్లో అయినా ఫ్రిజ్ ఉండటం కామన్. ఇప్పుడు అందరూ ఫ్రిజ్ వాటరే తాగుతున్నారు. ఇంట్లో ఏమి ఉన్నా లేక Ice Cubes:ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు హెల్త్ కి తరువాత బ్యూటీ కి చాలా ఇంపార్టన్స్ ఇవ్వడం సర్వ సాధారణం. ముఖ్యం గా ఫేస్ ని చాలా జాగ్రత్తగా కాపాడుకుంటారు. వీరి కోసమే ఈ చిన్న సలహా. సాధారణంగా ఇప్పుడు ఎవరి ఇంట్లో అయినా ఫ్రిజ్ ఉండటం కామన్. ఇప్పుడు అందరూ ఫ్రిజ్ వాటరే తాగుతున్నారు. ఇంట్లో ఏమి ఉన్నా లేక పోయినా ఐస్ వాటర్ లేదా ఐస్ క్యూబ్స్ అనేవి కామన్ గా ఉంటాయి. ముఖ్యంగా సమ్మర్ లో అయితే ఫ్రిజ్ వినియోగం మామూలుగా ఉండదు.ఎండ వేడిని భరించలేక కూలింగ్ వాటర్ తాగుతూ ఉంటారు. ఇక ఐస్ క్యూబ్స్ వంటి వాటిని జ్యూస్ లు వంటి వాటిల్లో ఎక్కువగా వినియోగిస్తారు. కానీ ఐస్ వాటర్ లేదా ఐస్ క్యూబ్స్ తో ఫేషియల్ చేసుకోవచ్చన్న విషయం చాలా తక్కువ మందికే తెలుసు. సెలబ్రిటీలు సైతం ఎక్కువగా ఈ ఐస్ ఫేషియల్ చేయించునేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తూ ఉంటారు. నిజానికి ఐస్ క్యూబ్స్ ఫేస్ కి చాలా మంచి చేస్తాయి. ఐస్ క్యూబ్స్ తో ఫేషియల్ ఎలా చేసుకోవాలో తెలుసుకోవాలి . ముందు ఒక పాత్ర నిండా ఐస్ వాటర్ ని తీసుకోవాలి. అందులోనే కొద్దిగా ఐస్ ముక్కలను కూడా వేయాలి. ఇప్పుడు ఆ పాత్రలో ముఖాన్ని అంతా ముంచాలి. నిజానికి అన్నీ రకాల చర్మాలు ఆ చల్లదనాన్ని తట్టుకోలేవు అలాంటి అప్పుడు కొన్ని ఐస్ ముక్కలను ఓ క్లాత్ లో చుట్టి ముఖంపై కాసేపు మర్దనా చేసుకోవాలి. దీన్నే ఐస్ ఫేషియల్ అంటారు. దీని వల్ల చాలా బెనిఫిట్స్ ఉన్నాయి. ఫేస్ ఫ్రెష్ గా అనిపిస్తుంది . మనకే ఒక్కసారి చేస్తే చేంజ్ అర్ధం అయిపోతుంది. ఐస్ ముక్కలతో ఇలా చేయడం వల్ల వడ దెబ్బ అనేది తగ్గుతుంది. అలాగే ఐస్ క్యూబ్స్ తో మర్దనా చేసుకోవడం వల్ల శరీరంలో వచ్చే నొప్పి, మంట వంటివి తగ్గుతాయి. బ్లడ్ సర్క్యులేషన్ అనేది కూడా బాగా పెరుగుతుంది. దీని వల్ల ఫేస్ లో ఒకలాంటి గ్లో వస్తుంది.పింపుల్స్ తో బాధ పడేవారు సైతం ఐస్ ఫేషియల్ ను చేసుకోవచ్చు. దీని వల్ల మొటిమలు కూడా తగ్గే అవకాశం ఉంది.

# ఆకట్టుకుంటున్న ధనుశ్ 'తేరే ఇష్క్ మే' టీజర్




ప్రముఖ నటుడు ధనుశ్, దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ కలయికలో వచ్చిన 'రాంజానా' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. ఇప్పుడు ఈ విజయవంతమైన కాంబినేషన్‌లో 'తేరే ఇష్క్ మే' అనే మరో ఆసక్తికర చిత్రం రాబోతోంది. ఈ సినిమాకు సంబంధించిన టీజర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ టీజర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. టీజర్‌ను బట్టి చూస్తే, ఇది ఒక తీవ్రమైన, భావోద్వేగభరితమైన ప్రేమకథ అని స్పష్టమవుతోంది. ముఖ్యంగా టీజర్‌లో ధనుశ్ చెప్పిన ఓ డైలాగ్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "నా తండ్రి దహన సంస్కారాల కోసం బనారస్ వెళ్లాను. అప్పుడే నీకోసం కాస్త గంగాజలం తీసుకురావాలనిపించింది. నువ్వు కొత్త జీవితం మొదలుపెడుతున్నావు కదా, కనీసం నీ పాత పాపాలను అయినా కడుక్కో" అంటూ కథానాయిక కృతి సనన్‌ను ఉద్దేశించి ధనుశ్ చెప్పే డైలాగ్ బాగుంది. ప్రేమలో మోసపోయిన ఓ యువకుడి ఆవేదన ఆయన పాత్రలో కనిపిస్తోంది. ఈ చిత్రంలో ధనుశ్ ఒక ఎయిర్‌ఫోర్స్ అధికారిగా నటించనున్నారు. ఆయన సరసన కృతి సనన్ కథానాయికగా నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. హిందీ, తమిళ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి హిమాన్షు శర్మ, నీరజ్ యాదవ్ కథను అందించారు.


## భారత్‌తో ఓటముల పర్యవసానం.. పాక్ ప్లేయర్లపై పీసీబీ ఉక్కుపాదం!




ఆసియా కప్ ఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి భారత్ చేతిలో ఎదురైన ఘోర పరాభవం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఓటమిని అత్యంత తీవ్రంగా పరిగణించిన పీసీబీ, తమ ఆటగాళ్లపై కఠిన చర్యలకు ఉపక్రమించినట్టు తెలుస్తోంది. ఇకపై పాక్ క్రికెటర్లు విదేశీ టీ20 లీగుల్లో పాల్గొనకుండా నిరోధించాలని బోర్డు సంచలన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విదేశీ లీగుల్లో ఆడాలంటే ఆటగాళ్లు తమ దేశ క్రికెట్ బోర్డు నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) పొందడం తప్పనిసరి. అయితే, ఇకపై తమ ఆటగాళ్లకు ఈ ఎన్‌వోసీలు జారీ చేయకూడదని పీసీబీ భావిస్తోంది. ఆసియా కప్‌లో ఒకే టోర్నీలో మూడుసార్లు భారత్ చేతిలో ఓడిపోవడం, ఫైనల్‌లో కప్ చేజార్చుకోవడంతో బోర్డు తీవ్ర ఆగ్రహంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు క్రికెట్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై పీసీబీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుమైర్ అహ్మద్ ఇప్పటికే కీలక ప్రకటన చేసినట్లు వార్తలు వస్తున్నాయి. విదేశీ లీగుల్లో ఆడటం వల్ల ఆటగాళ్లలో నిలకడ లోపిస్తోందని, వారి ప్రదర్శనపై తీవ్ర ప్రభావం పడుతోందని పీసీబీ భావిస్తున్నట్టు సమాచారం. అయితే, ఈ నిర్ణయం పాక్ క్రికెటర్లకు ఆటపరంగానే కాకుండా ఆర్థికంగానూ పెద్ద దెబ్బేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పీసీబీ నుంచి వచ్చే జీతభత్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయి. విదేశీ లీగుల ద్వారా వారు భారీ మొత్తంలో ఆర్జించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా, విదేశీ పిచ్‌లపై, అంతర్జాతీయ కోచ్‌ల పర్యవేక్షణలో ఆడటం ద్వారా వారి నైపుణ్యాలు కూడా మెరుగవుతాయి. ఇప్పటికే స్వదేశంలో సరైన మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్న పాకిస్థాన్ క్రికెట్‌కు ఈ నిర్ణయం మరింత నష్టం కలిగించే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆటగాళ్ల ఎదుగుదలను అడ్డుకుంటూ బోర్డు తీసుకుంటున్న ఈ కఠిన వైఖరి ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో చూడాలి.

# మెగాస్టార్ సరసన 'శశిరేఖ'

## ఆకట్టుకుంటున్న నయనతార





మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రం నుంచి ఓ ఆసక్తికరమైన అప్‌డేట్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న నయనతార పాత్ర పేరుతో పాటు ఆమె ఫస్ట్ లుక్‌ను అభిమానులతో పంచుకున్నారు. ఈ చిత్రంలో నయనతార 'శశిరేఖ' అనే పాత్రలో కనిపించనున్నట్లు దర్శకుడు అనిల్ రావిపూడి సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా అధికారికంగా ప్రకటించారు. పాత్రకు సంబంధించిన లుక్‌ను కూడా విడుదల చేయగా, అది ఆకట్టుకుంటోంది. ఇదిలా ఉండగా, దసరా పండగ సందర్భంగా రేపు మరో సర్‌ప్రైజ్ కూడా రాబోతోందని అనిల్ రావిపూడి తన పోస్టులో పేర్కొన్నారు. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. పండగ రోజు రాబోయే ఆ కొత్త కబురు ఏమై ఉంటుందా? అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో విక్టరీ వెంకటేశ్ కూడా ఓ ముఖ్యమైన పాత్రలో నటిస్తుండటం విశేషం. చిరంజీవి, వెంకటేశ్ వంటి అగ్ర తారలుకలిసి నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేస్తామని గతంలోనే మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే.

# వరుసగా నాలుగో వారం కూడా అదే రంజు..




**-వన్డే వరల్డ్ కప్‌లో భారత్ పాక్ హై టెన్షన్ మ్యాచ్..**

భారత్, శ్రీలంక సంయుక్త ఆధ్వర్యంలో మహిళల వన్డే వరల్డ్ కప్ ఇప్పటికే మొదలైంది. ఈ ఐసీసీ ఈవెంట్‌లో, రాబోయే అక్టోబర్ 5, ఆదివారం నాడు భారత్, పాకిస్తాన్ మహిళల జట్ల మధ్య మరో క్రికెట్ యుద్ధం జరగనుంది. వరుసగా నాలుగో ఆదివారం కూడా భారత్-పాక్ పోరు జరుగుతుండటం అభిమానులకు పెద్ద పండుగే. మరోసారి ఆదివారం వచ్చింది. భారత్-పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ కోసం అభిమానులు సిద్ధంగా ఉన్నారు. ఇది వరుసగా నాలుగో వారం, భారత్-పాక్ పోరుతో క్రికెట్ అభిమానులకు ఫుల్ థ్రిల్ దొరకబోతోంది. అయితే, ఈసారి పాకిస్తాన్‌కు ఓటమి రుచి చూపించే పనిని భారత అమ్మాయిలు చేయబోతున్నారు. ఈ ఆదివారం సూర్యకుమార్ యాదవ్ టీమ్ ఇండియా కాదు, హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత మహిళా జట్టు పాకిస్తాన్‌ను చిత్తు చేయనుంది. భారత్-పాకిస్తాన్ మధ్య ఈ కీలక పోరు మహిళల వన్డే వరల్డ్ కప్?లో జరగనుంది. ఈ తాజా పోరుకు ముందు, గత మూడు ఆదివారాలలో సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత పురుషుల క్రికెట్ జట్టు పాకిస్తాన్‌ను ఘోరంగా ఓడించింది. భారత పురుషుల జట్టు ఆసియా కప్ 2025 లో మొదటిసారి గ్రూప్ దశలో సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో తలపడింది. ఆ తర్వాత సెప్టెంబర్ 21న సూపర్-4 రౌండ్‌లో మళ్లీ ఓడించింది. చివరగా, సెప్టెంబర్ 28న జరిగిన ఆసియా కప్ 2025 ఫైనల్‌లో కూడా భారత్ చేతిలో పాకిస్తాన్ చిత్తుగా ఓడిపోయింది. ఇప్పుడు అక్టోబర్ 5న భారత్, పాకిస్తాన్ మహిళల జట్లు ముఖాముఖి తలపడనున్నాయి. కొలంబో మైదానంలో జరగనున్న ఈ మ్యాచ్‌లో, భారత మహిళా జట్టు పాకిస్తాన్‌పై తమ రికార్డును 12-0 కు పెంచుకోవడానికి గట్టిగా ప్రయత్నిస్తుంది. గత 20 ఏళ్లలో భారత్, పాకిస్తాన్ మహిళల జట్లు వన్డే ఫార్మాట్‌లో 11 సార్లు తలపడ్డాయి. ఈ 11 మ్యాచ్‌లలోనూ విజయం పూర్తిగా భారత్‌కే దక్కింది. అంటే, పాకిస్తాన్‌పై భారత మహిళా జట్టుకు అద్భుతమైన 11-0 రికార్డు ఉంది. ఈసారి 12వ సారి వన్డేలలో భారత్, పాకిస్తాన్ జట్లు తలపడనున్నాయి. భారత మహిళా జట్టు ఇప్పటివరకు ప్రదర్శించిన ఆధిపత్యాన్ని బట్టి చూస్తే, ఈ ఆదివారం కూడా పాకిస్తాన్‌పై 12-0 రికార్డు ఖాయమని క్రికెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. భారత అమ్మాయిలు తమ అద్భుతమైన ప్రదర్శనతో పాకిస్తాన్‌కు మరోసారి ఓటమిని రుచి చూపించడం ఖాయంగా కనిపిస్తోంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com